RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి116 పేజీలు 04శుక్రవారం10అక్టోబర్2025

## షాక్ అయిపోయా

మన సాక్షి గొంతుక డెస్క్ తనపై జరిగిన దాడిపై తాజాగా సీజేఐ బీఆర్ గవాయ్ స్పందించారు. ఆరోజు జరిగింది చూసి షాక్ అయిపోయానని అన్నారు. అలాగే ఆ ఘటనను 'మర్చిపోయిన ఛాప్టర్'గా అభివర్ణించారు. " సోమవారం జరిగిన ఘటనపై నేను, నా తోటి న్యాయమూర్తి సోదరుడు షాక్ అయ్యాం. ఇది మాకు మర్చిపోయిన అధ్యాయం" అని తెలిపారు.



## బీసీ బిడ్డలు అధైర్య పడొద్దు...

మన సాక్షి గొంతుక డెస్క్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు మంత్రి వాకిటి శ్రీహరి. స్టే తోనే ఆగిపోలేదని..బీసీ బిడ్డలు అధైర్య పడొద్దని సూచించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఒప్పుకుంటారని ఆశించాం.. హైకోర్టు స్టే విధించడం బాధాకరమన్నారు మంత్రి వాకిటి





## రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామా

మన సాక్షి గొంతుక డెస్క్ ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు.55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అంటూ ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ నేతలు జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాడాలని హితవు పలికారు. కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు



## పేదవారికి వైద్యం ఎలా అందుతుంది?'

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రతి జిల్లాకు తాము మెడికల్ కళాశాలకు తీసుకు వచ్చి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ప్రయత్నాలు చేస్తే, ఈ కూటమి ప్రభుత్వం దానికి ఫుల్ స్టాప్ పెట్టి ప్రయివేటు పరం చేయానికి పూనుకుందని వైఎస్ జగన్ ఆరోపించారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో వైద్యం మరింత ఖరీదుగా మారబోతుందని జగన్ అన్నారు. నర్సీపట్నంలో యాభై రెండు ఎకరాల్లో మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టాలని తాము భావించామని, ఆరు వందల పడకలతో ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమయ్యే పరిస్థితుల్లో ప్రయివేటు పరం చేస్తే పేదలకు వైద్యం ఎలా అందుతుందని జగన్ ప్రశ్నించారు.



## కోర్టులో స్టే కు కాంగ్రెస్ కారణం

మన సాక్షి గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో హైకోర్టు స్టే విందించేందుకు కాంగ్రెస్ పార్టీనే కారణం అని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కు బిల్లు పంపి 3 నెలలు కూడా ఓపిక పట్టలేదని, జీవో ఇచ్చి షెడ్యూల్ ప్రకటించడంలో లోగుట్టు ఏంటని ప్రశ్నించారు. కోర్టు స్టేకు ప్రభుత్వానిదే బాధ్యత అని మాపై అబండాలు వేయవొద్దన్నారు.



## లోకల్ బాడీ ఎన్నికలు నిలిపివేత

మన సాక్షి గొంతుక డెస్క్ హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణ లోకల్ బాడీ ఎన్నికలను నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9 పై కూడా హైకోర్టు స్టే విధించింది.దీనిపై రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. మరొకవైపు నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిలో భాగంగా విచారణను ఆరు వారాలు వాయిదా వేసింది.



## 'సోలార్' వినియోగంపై తెలంగాణ ఆసక్తి

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో విద్యుత్ రంగం బలోపేతంలో భాగంగా సోలార్ విద్యుదుత్పత్తి, వినియోగంలో ఆసక్తిగా ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సోలార్ రంగంపై ఆసక్తిగా ఉందని తెలుసుకొని కొన్ని ప్రతిపాదనలతో వచ్చినట్టు జర్మనీ ప్రతినిధులు తెలుపగా ఆయన పైవిధంగా స్పందించారు. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు, 200 యూనిట్ల వరకు గృహజ్యోతి పథకం కింద ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, వాటి లబ్ధిదారులకు సోలార్ విద్యుత్ అందించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు

# ఆటో క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 9 హైదరాబాద్ ఏపీ మాదిరిగా తెలంగాణలో కూడా ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ లను యజమానులను ప్రభుత్వ ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు ఎన్నికల సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు ఆటో డ్రైవర్లకు మరియు క్యాబ్ డ్రైవర్ల కు జీవిత భద్రత కల్పిస్తామని నేటి ప్రభుత్వం వాగ్దానం చేసి ఉన్నదని కానీ అట్టి వాగ్దానాన్ని విస్మరించడం వల్ల రాష్ట్ర లోని ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ల జీవన పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నదని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ఆయన గుర్తుచేశారు.ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ%శీ% అనేక వాగ్దానాలు చేసినదని గత ప్రభుత్వాధినేత మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిందనే వాతావరణం కనిపిస్తున్న నేపథ్యంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం కోసం తగు చర్యలు చేపట్టాలని ముఖ్యంగా మహిళలకు 2500 ఇస్తామని విద్యార్థినులకు ఎలక్ట్రికల్స్ స్కూటీ ఉచితంగా అందిస్తామని 57 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి నెలకునాలుగు వేల పింఛన్ అందిస్తామన్న అనేక వాగ్దానాలు పెండింగ్ లో ఉన్నాయని అయితే ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకుంటున్న నేపథ్యంలో కనీసం ఒక్కటొక్కటిగా నైనా ప్రభుత్వాది నేతలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే దిశగా ప్రయాణం కొనసాగిస్తే అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మేలు కలిగేలా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల వ్యూహకర్తలు అనేక సూచనలు చేస్తారని వాటిని పరిగణలోకి తీసుకొని అలవిమాలిన వాగ్దానాలు చేస్తే మొదటికే మోసం వస్తుందని విషయాన్ని అన్ని పార్టీల నాయకులు గమనంలో ఉంచుకోవాలని.కేరళ ప్రభుత్వం మాదిరిగా పరిపాలన కొనసాగిస్తే ప్రజలకు చేరువవుతుంది తప్ప, తప్పుడు వాగ్దానాలతో కొందరిని కొంతకాలం మోసం చేయవచ్చు కానీ అందరినీ ఎల్లకాలం మోసం చేయలేమనే విషయాన్ని బూర్జువా పార్టీలు పరిగణలో ఉంచుకోవాలని ఆయన హితవు పలికారు.

# లాయర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 09 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక స్వచ్ఛంద సేవా సభ్యులు శ్రీ పొన్నం రాజలింగం గౌడ్ సంయుక్తంగా గొల్లపెల్లి మండలం శ్రీరాముల పల్లె గ్రామం యందు నిర్వహించిన "ఉచిత నేత్ర వైద్య శిబిరం"కు ముఖ్య అతిథులుగా లయన్ తాటిపాముల వినోద్ కుమార్ డి.సి యం.సి లయన్ శ్రీరాముల సుదర్శన్,చార్టర్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్ర వైద్య శిబిరంకు పరిసర గ్రామాల ప్రజలు105 మంది హాజరు కాగా రేకుర్తి హాస్పిటల్ టెక్నీషియన్ చింతల ప్రభాకర్ వ్యాధిగ్రస్తులను పరీక్షించగా 65 మంది ఉచిత ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించి గురువారం ఉచిత రవాణా ద్వారా ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి హాస్పిటల్ కు వారిని తరలించడం జరిగింది.శుక్రవారం మోతే బిందు ఆపరేషన్ చేసిన అనంతరం తిరిగి శ్రీరాముల పల్లె గ్రామం నాకు సురక్షితంగా తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. అధ్యక్షులు లయన్ వడ్లగట్ట శంకర్, ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల శ్రీహరి, లయన్ సభ్యులు దోపటి దేవదాస్, మానపురి శ్రీనివాస్, స్థానిక ఆర్ఎంపీ డాక్టర్లు ఎ యం సి వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ శనిగరపు మల్లేశం వేదావతి,తాజా మాజీ ఎంపిటిసి లంబ లక్ష్మణ్ దానవ్వ, నేరెళ్లరాజిరెడ్డి, కిష్టంపెట రమేష్ రెడ్డి,గడ్డం తిరుపతిరెడ్డి, సల్లూరు శోభన్ గౌడ్,నల్ల నరసింహారెడ్డి, రేవల్లి సూర్య, దీనికి సహకరించిన రెడ్డి సంఘం అధ్యక్షులు గుండేటి తిరుపతి రెడ్డి, స్వచ్ఛందంగా సేవ చేసే సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నూతన కమిటీ ఎన్నిక.



మన సాక్షి గొంతుక గోదావరిఖనిపెద్దపల్లి జిల్లా గోదావరిఖని లోని ముదిరాజ్ కులస్తుల ఇలవేల్పు శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం%డ% నాగదేవత ఆలయం నూతన కమిటీని బుధవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాల కాలపరిమితితో నూతన అధ్యక్షులుగా(చైర్మన్) గుర్రాల చంద్రశేఖర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా(వైస్ చైర్మన్) రావుల స్వరాజ్ ముదిరాజ్, కోశాధికారి(ట్రెజరర్)గా బండి రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి సంక్షేమం కొరకు ముదిరాజ్ కులస్తులకు విస్తృతంగా ప్రచారం చేసి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యే విధంగా కృషి చేయాలని నిర్ణయించారు. అలాగే ఆలయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని గౌరవ అధ్యక్షులుగా శ్రీమతి శ్రీ మనాలి రాజ్ ఠాకూర్ ని ఎన్నుకున్నారు.సభ్యులుగా సబ్బు మల్లయ్య, అప్పరాజు ప్రభాకర్, ఈర్ల రాజయ్య, నరెడ్ల రాజశేఖర్, జోడు కిష్టయ్య, అనవేన నర్సయ్య, బర్ల మల్లయ్య, బోలవేన సాంబయ్య, బొజ్జ ఉప్పలయ్య, తౌఢవేన రాజయ్య, పిట్టల ఇస్తారి, పిట్టల శంకరయ్య, బొల్లి రవికుమార్, శీలం శ్రీనివాస్, ఓదెల రామస్వామి, పిడుగు కృష్ణ ముదిరాజ్, గైక్వాడి రజనీకాంత్, తూడి రాజయ్య, పిట్టల అంజయ్య, బొల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రెండు మండలలు ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులతో సమావేశం

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కార్పొరేషన్ ఏరియాఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని, గ్రామ స్థాయి నుండి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని, గెలుపు కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే, ప్రజలతో ఎప్పటికప్పుడు సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలు విని వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు సమష్టిగా పనిచేయాలని ఆయన నేతలను, కార్యకర్తలను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..



# సదాశివ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవ కార్యక్రమంలో

మన సాక్షి గొంతుక గోదావరిఖని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రామగుండం గోదావరిఖని ఎస్ ఐ ఎం ఎస్ కాలేజీలో గురువారంనిర్వహించిన సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, శరీర దానం చేసిన కుటుంబాలను ఎమ్మెల్యే సత్కరించారు.రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ం "మానవతా విలువలను నిలబెట్టే రకాల సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శప్రాయమైనవి. అవయవదానం ద్వారా ఇతరులకు కొత్త జీవితం ఇచ్చే దాతలు మరియు వారి కుటుంబాలు స్ఫూర్తిదాయకులు" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్యులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రైతులతో కలిసి ట్రాక్టర్ డ్రైవ్ చేసుకుంటూ పొలానికి వెళ్లిన సతీమణి మనాలి ఠాకూర్

మన సాక్షి గొంతుక గోదావరిఖని పెద్దపెల్లి జిల్లా.సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ అంతర్గాం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి, అక్కడి రైతు కూలీలతో భేటీ అయ్యారు. గ్రామాల్లో రైతుల కష్టాలు, వ్యవసాయ పరిస్థితులు, మరియు పంటల సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలిసి పొలాల పనుల్లో పాలుపంచుకుంటూ, వారితో ట్రాక్టర్ నడుపుతూ పొలంవైపు ప్రయాణం చేసిన మనాలి ఠాకూర్ రైతుల జీవితానికి దగ్గరగా ఉండే తన మనస్ఫూర్తిని మరోసారి చాటారుఅలాగే గ్రామస్థులతో మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తీసుకుంటున్న చర్యలను వివరించి, ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన కల్పించారు. రైతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, వాటికి త్వరిత పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీ కృష్ణ



మన సాక్షి గొంతుక గోదావరిఖని న్యూయార్క్, అక్టోబర్ 2025:ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల (యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ) కోసం అమెరికా పర్యటనలో ఉన్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ న్యూయార్క్‌లోని యునైటెడ్ నేషన్స్ ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ %-% "అహింస, శాంతి, సత్యం అనే విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహాత్మా గాంధీ గారి ఆలోచనలు నేటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకాలు" అని పేర్కొన్నారు. భారతదేశ ప్రతినిధిగా ఐక్యరాజ్యసమితిలో పాల్గొనడం గర్వకారణమని, దేశం కోసం పని చేసే దిశగా తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భారతీయ ప్రతినిధులు మరియు ప్రవాస భారతీయులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి, గౌరవభావాలతో నిర్వహించబడింది.



## గొల్లూర్ గ్రామంలో..
## బిజెపిలో భారీ చేరికలు

బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు యదేష్ ఆధ్వర్యంలో భారీ చేరికలు

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గొల్లూర్ గ్రామంలో.. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యదేశ్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో నుండి 25 మంది ముఖ్య నాయకులు బిజెపి పార్టీలో చేరారు నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కోపన్ చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు టి యాదేశ్ మాట్లాడుతూ .. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఆర్ రాము నాయక్, సిద్దతి మాధవ్ చారి, శ్రీనివాస్, దారా శ్రీనివాస్, దార మధు, ధార నరసింహ, తోపాటు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# బిజెపిలో చేరికల జోష్...
## బిఆర్ఎస్, కాంగ్రెస్ ల నుండి భారీగా చేరికలు





( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ గొల్లూరు గ్రామంలో ఈరోజు మండల బిజెపి అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల నాయకులు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ , మరియు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇరు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ మండల్ అధ్యక్షులు మాధవచారి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని
# కాపాడాలి

రాయిశెట్టి ఉపేందర్ మాదిగ జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత...



మన సాక్షి గొంతుక / తొర్రూర్ అక్టోబర్ 9.సుప్రీం చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జాతీయ అంబెడ్కర్ అవార్డు గ్రహీత రాయిశెట్టి ఉపేందర్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం తొర్రూర్ పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ మీటింగ్ హాల్లో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ..సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, గవాయి పై జరిగిన దాడి ఈ దేశ ప్రజాస్వామ్యంపై భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగానే భావిస్తామని దీనికి కారణమైన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ ఆక్ట్ నమోదు చేసి జైల్లో శిక్షించాలని మత విద్వేషాలు రెచ్చగొట్టేలా దేశంలో అల్లర్లు సృష్టించే విధంగా చేస్తున్నటువంటి ఆర్ఎస్ఎస్ మత ఛాందసవాదులకు తగిన గుణపాఠం చెప్పే వరకు వదిలేది లేదన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవాన్ దాస్ జరిగిన దాడి పై స్పందించాలని లేకపోతే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

## స్థానిక ఎన్నికలను హైకోర్టు అడ్డుకోవడం బాధాకరం



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 9 హైదరాబాద్ హైకోర్టు ఎన్నికలకు తాత్కాలికగా హైకోర్టు స్టే విధించడం బాధాకరమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు.గురువారం నాడు ఆయన హుజూర్ నగర్ లోని బీసీ కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గత అనేక దశాబ్దాలుగా బీసీలకు సరైన రాజకీయ ప్రాధాన్యత లేని గ్రహించి బీసీ సంఘాలు చేసిన అసమాన పోరాటాల వల్ల దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ బిల్లు ఆమోదించి గవర్నర్కు రాష్ట్రపతికి ఆమోదల కోసం పంపితే అట్టి బిల్లును గత 6 నెలలుగా తొక్కి పట్టి బిల్లు ఆమోదం పొందకుండా షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా బిజెపి పార్టీ బీసీలకు తీరని అన్యాయం చేసిందని బిజెపి చేసిన ఈ మోసపూరిత చర్య వల్ల బీసీలు ఎంతగానో నష్టపోయారని అందుకు బిజెపి తగు మూల్యం చెల్లించుకునే రోజు తొందరలోనే ఉందని ఆయన వ్యాఖ్యానించారు.బిజెపి పార్టీ కులగణన కు వ్యతిరేకంగా గత 11 సంవత్సరాలుగా వ్యవహరిస్తూనే ఉందని నేడు తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులకు చట్టబద్ధత కల్పించకుండా బీసీలను అన్యాయానికి గురి చేసిందని బిజెపి పార్టీ పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అనే నిజాన్ని బీసీ జాతి యావత్తు గ్రహించాలని కొంతమంది బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యులు విషయాన్ని వక్రీకరించేందుకు తెగ తాపత్రయపడుతున్నారని సందెకాడ ఒక పార్టీలో పొద్దటి పూట మరొక పార్టీలో ఉంటూ కోట్లాది రూపాయల డబ్బు సంపాదిస్తూ బీసీలను అడ్డం పెట్టుకొని కోట్లకు పడగెత్తిన అలాంటి ఊసరవెల్లులను నడి బజారులో బట్టలు ఊడదీసి తిప్పుతామని ఆయన హెచ్చరించారు.బీసీలను నిలువునా మోసం చేసిన బిజెపి పార్టీ నుంచి తక్షణమే ఆ రాజ్యసభ సభ్యుడు రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలని లేదా నోరు మూసుకుని కూర్చోవాలని ఆయన హితవు పలికారుత్వరలోనే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు



## సీనియర్ రిపోర్టర్ కు కేఎల్ఆర్ పరామర్శ

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ఆకుల మైలారంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ..విధి నిర్వాహణలో ఉన్న యాచారం సీనియర్ రిపోర్టర్ కాలె పెంటయ్య ఇటీవల యాక్సిడెంట్ లో గాయపడ్డారు. కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.... కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామంలో రిపోర్టర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చిన కిచ్చెన్నగారు.. కాలె పెంటయ్య పూర్తి ఆరోగ్యంగా కోలుకునే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కొంత ఆర్థిక సహాయం అందించిన లక్ష్మారెడ్డి... ఆరోగ్య పరిస్థితిని వాకాబు చేశారు. కుటుంబానికి అండగా ఉండాలని కందుకూరు మండలం ఆకులమైలారం నాయకులకు కేఎల్ఆర్ సూచించారు.రిపోర్టర్ పెంటయ్యను పరామర్శించిన వారిలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల నేతలు ఉన్నారు.

## పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి



అక్టోబర్ 9 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ,సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు,ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు, సమావేశం అనంతరం బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ దంపతులను సన్మానించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షురాలు నాయిని శశికళ నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మేడి లక్ష్మీ రామలక్ష్మయ్య,బిఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు,బిఆర్ఎస్ యువజన,బీసీ,విద్యార్థి విభాగం నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## అదుపుతప్పి పొలాల్లోకి దూసుకుపోయిన కారు



వెంకటాపురం అక్టోబర్ (9) మన సాక్షి గొంతుక న్యూస్ రిపోర్టర్ : ములుగుజిల్లా, వెంకటాపురం మండలం, వెంకటాపురం నూగూరు గ్రామాల మధ్య గురువారం మధ్యాహ్నం ప్రమాదం తృటిలో తప్పింది. వెదుళ్ళు చెరువు సమీపంలో వెళ్తున్న కారు రహదారిపై ఉన్న గోతుల్లో పడటంతో అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకు పోయింది. కారులో డ్రైవర్ ఒక్కరే ఉండగా, అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. సమాచారం అందుకున్న స్థానికులు, జేసీబీ సాయంతో కారును రహదారిపైకి తీసుకువచ్చారు.

## బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం



అక్టోబర్ 9 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భువనగిరి పార్లమెంట్ బీజేపీ సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపెల్లి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ,బీసీలను నట్టేట ముంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం42%.బీసీ బిల్లు పాస్ కాదని ముందే తెలిసిన పట్టించుకోని ప్రభుత్వం,స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతారహితంగా ఎన్నికలను వాయిదా వేసే విధంగా,తొందరపాటు చర్యలతో బీసీలను బలి పశువులను చేస్తూ ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తూ, తెలంగాణలో ఎన్నికలు నిర్వహించకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అనే సాకులు చూపిస్తూ,దానికి కావలసిన ప్రణాళిక బద్ధంగా చట్ట సవరణ చేయకపోవడం, తద్వారా బీసీలను కించపరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయం, ఇప్పటికైనా కోర్టుకు సరైన నివేదికనుఇచ్చిబీసీలకురాజకీయంగాజరుగుతున్నటువంటి అన్యాయాలను వివరించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది,



### పున్నా దినేష్ సుస్మితల నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 09:)మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్నా నిర్మల గణేష్ కుమారుడు పున్న దినేష్,సుస్మితల ఎంగేజ్మెంట్ వేడుక ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు,ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్,బొడ్డుపల్లి మహేందర్,పగడాల ఎల్లయ్య, యూసఫ్ ఖాద్రి,జగన్నాథం,పెద్దవూర సైదులు,వరుణ్,చిలక రాజు సాయి జగదీష్ తదితరులు హాజరయ్యారు.వేడుకలో ఆనందోత్సాహాల నడుమ దంపతులను ఆశీర్వదించారు

### నూతన వధూవరులను ఆశీర్వదించిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామం నందుపద్మశ్రీ మందకృష్ణ మాదిగ వ్యక్తిగత సహాయకులు కూరపాటి సౌలు వారి అన్న కూరపాటి ఏసోబు – మరియమ్మ దంపతుల కుమారుడైన కూరపాటి పవన్ రమ్య ల వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంటఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్కె ఎస్ జవహర్,కె హెప్సీబా రాణి(ఐఏఎస్) కర్ణాటక రాష్ట్రం.ఈ వివాహ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ,ఎంఎస్పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు తురుగంటి అంజయ్య మాదిగ,మధిర మండల అధ్యక్షులు మేకల రాజా మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకపుడి శ్రీను మాదిగ,కూరపాటి ప్రభాకర్ మాదిగ,మేకల రమేష్ మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు మంద అశోక్ మాదిగ,ఎంఎస్పి మధిర మండల అధికార ప్రతినిధి ఇరుగు పుల్లారావు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండ్ల రాంబాబు మాదిగ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎన్టీఆర్ జిల్లా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కోట డానియల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలిషా మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మంద పిచ్చయ్య మాదిగ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కేఎస్ జవహర్ లను కలిసిన బిజెపి నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో వివాహ కార్యక్రమానికి హాజరైన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి నాయకులు మాజీ మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి ఖమ్మం జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు,జిల్లా బిజెపి నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ఏఎస్ఐ ప్రమోషన్ పొందిన రవీందర్ రెడ్డి



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో గత కొంతకాలంగా హెడ్ కానిస్టేబుల్ గా నిధులు నిర్వహిస్తూ ఏఎస్ఐ ప్రమోషన్ పొంది మర్యాదపూర్వకంగా అడిషనల్ డిసిపి అడ్మిన్ రామానుజంను ఏఎస్ఐ రవీందర్ రెడ్డి కలిసి పూల మొక్కను అందజేశారు.మధిర పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సిఐ రమేష్ మరియు రూరల్ సిఐ మధు,పోలీస్ సిబ్బంది రవీందర్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా కాన్సిరాం 19వ వర్ధంతి వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షం మహారాజ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు కాన్సిరాం 19వ వర్ధంతి వేడుకలను గుర్రంపోడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిక్షం మాట్లాడుతూ కాన్సిరాం ఆశ సాధనలకు అనుకూలంగా ధర్మ సమాజ పార్టీ పనిచేస్తుందని ఆయన ఆశలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో మేము పనిచేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ మహేష్ మండల నాయకులు శంకర్ నాగార్జున శివ జూన్తుల గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు

## కొత్తపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి (రాజేష్ గౌడ్ గండేటి):ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి కొత్తపల్లి గ్రామానికి చెందిన తలారి బుచ్చయ్య (35) ఇంట్లో నుంచి పని నిమిత్తం మంగళవారం ఉదయం హైదరాబాద్ వెళ్ళాడు. రాత్రి అయిన ఇంటికి తిరిగి రాక చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో రెండు రోజులు వెతికిన కనిపించకపోవడంతో గురువారం కుటుంబీకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎవరికైనా కనిపిస్తే పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## టాలీవుడ్ డైరెక్టర్ వివి వినాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు



తెలిపిన మోకిల తండా బిఆర్ఎస్ యువ నాయకుడు గబ్రు నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):టాలీవుడ్ డైరెక్టర్ వివి వినాయక్ జన్మదినం సందర్భంగా గురువారం నగరంలోని ఆయన నివాసంలో శంకర్పల్లి మండల మోకిల తండాకు చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు గబ్రు నాయక్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, బొకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గబ్రు నాయక్ మాట్లాడుతూ చిత్రసీమలో మరెన్నో సినిమాలకు దర్శకత్వం వహించాలని, ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని, మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, తుల్జాభవాని అమ్మవారి ఆశీస్సులు వివి వినాయక్ కు ఉండాలని కోరుకున్నట్టు పేర్కొన్నారు.

## జాలిముడి ఆంజనేయస్వామి దేవాలయంలో దొంగతనం



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్భయాలు తొలగించే అభయ ఆంజనేయుడి ఆలయంలోనే ఏకంగా చోరీకి పాల్పడ్డారు దొంగలు.మధిర మండలంలోని జాలిముడి గ్రామంలో దాసాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది.అర్ధరాత్రి ఆలయంలోకి చొరబడిన దొంగలు ఏకంగా హుండీనే ఎత్తుకెళ్లారు. హుండీలో సుమారు 20000 రూపాయలు ఉండొచ్చని గ్రామస్తులు తెలుపుతున్నారు.

## ఓటు చోరీ పై సంతకాల సేకరణ



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):దేవదాయ ధర్మాదాయ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటు దొంగ గద్దె చోరీ కార్యక్రమం భాగంగా,వరంగల్ తూర్పు నియోజకవర్గం 41వ డివిజన్ శంభునిపేట జంక్షన్ లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించరు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ మాట్లాడుతూ...బీజేపీ కేంద్రంలో ఓటు దొంగతనంతో అధికారం దక్కించుకుంది.రాహుల్ గాంధీ దేశ ప్రజలకు ఈ మోసాన్ని ఆధారాలతో నిరూపించారు.ఇప్పుడు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల మద్దతు సేకరిస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శృతి,శ్రీ నాగేంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్లు వడ్లకొండ జగన్నాథం,వనం వేణు,మైనార్టీ నాయకులు లతీఫ్,జమీల్ మరియు ఈదుల బిక్షపతి,గద్దల యాదగిరి,పోలెపాక యాదగిరి,వేల్పుగొండ కుమార్(కరాటే),గొంగళ్ల సాంబయ్య,మాచర్ల సాంబయ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### డాక్టర్ సీటు సాధించిన పోలీస్ పిల్లలను అభినందించిన వరంగల్ సీపీ



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి/(సంగి నాగేందర్):యం.బి.బి.ఎస్ లో సీటు సాధించిన పోలీస్ పిల్లలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా సత్కరించి అభినందనందించారు.కొద్ది రోజుల క్రితం యం.బి.బి.ఎస్ మొదట విడత కౌన్సిలింగ్లో సెంట్రల్ జోన్ షేక్ సలీమా కుమార్తె తాన్య సభ హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సాధించగా,హోంగార్డ్ బాలకిషన్ కుమారుడు ముప్పా చందుకు మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు,మరో హోంగార్డ్ మోహన్ కుమార్తె భవాని ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలో సీటు సాధించింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని..వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సాహించాలని,తమ పిల్లలు యం.బి.బి.ఎస్ సీటు సాధించడం కృషి చేసిన తల్లిదండ్రులకు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు.

# ఆర్టీఐ దరఖాస్తు లను వేగవంత పరిష్కారానికి జిల్లా కి దక్కిన అవార్డు

## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ శర్మ చేతులమీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:సమాచార హక్కు చట్టం వారోత్సవాలు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి.ఈ నేపథ్యంలో... బెస్ట్ పెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్,బెస్ట్ పి.ఐ.ఒ,బెస్ట్ డిపార్ట్మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టిఐ కేసెస్ మొదలగు ఏడు విభాగాల్లో పురస్కారాలను ప్రధానం చేశారు.ఈ క్రమంలో గవర్నర్ విష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అవార్డు ను అందుకున్నారు.ఆర్టీఐ దరఖాస్తు లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ... పెండింగ్ లేకుండ వ్యవహరిస్తున్నందుకు గానుబెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ గా జనగాం జిల్లా ఎంపిక అయిన సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ అవార్డు ను తీసుకున్నారు.జనగాం జిల్లా కి వివిధ అంశాల్లో అనేక అవార్డు లు వస్తున్నందుకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దిశా నిర్దేశం లో వివిధ శాఖల అధికారులు గా పని చేయడం గర్వం గా ఉందని అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఎప్పటికప్పుడు దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని... పౌరులు అడిగిన సమాచారాన్ని గడువు లోపల ఇస్తున్నారా... లేదా అని కలెక్టర్ రివ్యూ చేసేవారని... ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ పై ఉన్న వ్యతిరేకత బిఆర్ఎస్ ను గెలిపిస్తుంది

## మీడియా సమావేశంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత నెలకొనిఉందని,గత 10 సంవత్సరాల బీఆర్ఎస్పాలనలో జరిగిన అభివృద్ధి ఆధారంగాప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీ కి మద్దతుఇస్తారని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు బీఆర్ఎస్ పార్టీ దే అని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు.జిల్లా కేంద్రాల్లోని పల్లా క్యాంప్ కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో,రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని,ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై ఉన్న వ్యతిరేకత,కెసిఆర్ చేసిన అభివృద్ధి,పార్టీని గెలిపిస్తాయన్నారు.పొన్నాల అంటే పులి అని అవసరం ఉన్నప్పుడు గర్జిస్తుందన్నారు.ప్రజల పక్షాన తన పోరాటం కొనసాగుతుందని,తన పార్టీ మార్పుపై అధికార పార్టీ నాయకుల విమర్శలను తిప్పి కొడుతూ పొన్నాల ఎప్పటికైనాపులి...శబ్ద కాలుష్యానికి నిశ్శబ్దమేసమాధానం" అని వ్యాఖ్యానిస్తూ,కాంగ్రెస్ నాయకులు అంత నీచ రాజకీయాలు చేయడం ఏంటి అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు తాళ్ళ సురేష్ రెడ్డి,సీనియర్ నాయకులు పసుల ఎబెల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దే సిద్దిలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపెల్లి ప్రేమలత రెడ్డి,బండ యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బిఎస్పీ సత్తా చాటుతుంది

## బిఎస్పీ స్టేట్ సెక్రటరీ జాడి రాజు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:స్థానిక ఎన్నికలలో బిఎస్పీ సత్తా చాటుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాడి రాజు అన్నారు.బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఎంతో కాలంగా కలలు కంటున్న బహుజన రాజ్యం సాధించే రోజు ఇంకెంతో దూరంలో లేదని ఆయన దృఢంగా ప్రకటించారు.బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం గారి 19వ వర్థంతి కార్యక్రమం జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన విజయ ఫంక్షన్ హాల్ లో జరుగగా ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని కాన్షిరాం గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.సామాన్య ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు రావాలంటే,దళితులు, బీసీలు, మైనారిటీలు రాజకీయ అధికారాన్ని చేపట్టడం ఒక్కటే మార్గం.ఆ లక్ష్యంతోనే బీఎస్పీ ముందుకు సాగుతోంది.ప్రతి కార్యకర్తనూ బీఎస్పీ సైన్యంగా భావించి,త్యాగనిరతితో ఇంటింటికీ వెళ్లి పార్టీ సందేశాన్ని తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.తదనంతరం జిల్లా ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం పార్టీని గ్రామ స్థాయి వరకు పటిష్టం చేస్తామని అన్నారు.ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో బిఎస్పీ పోటీచేసిన అన్ని స్థానాలలో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన రాజు ముదిరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర అఖిల్,జిల్లా కార్యదర్శి గువ్వల బిక్షపతి,జిల్లా ఈసి మెంబర్ తాండ్ర లావణ్య,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మబ్బు ఉదయ్, జనగామ నియోజకవర్గ అధ్యక్షురాలు గంధమల్ల నవనీత,స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఇదునూరి ప్రసాద్,పాలకుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు చింత గణేష్, స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గుర్రం కుమారస్వామి,సీనియర్ నాయకులు సోమరాపు ఉపేందర్,జంజాల అభిషేక్ జోషి,కుమారస్వామి,అర్జున్,మూడు నియోజకవర్గాల నాయకులు,కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బయో దగా! ఈ మోసానికి అంతే లేదు.




తిరుమలాయపాలెం అక్టోబర్ 09 //మన సాక్షి గొంతుక// పురుగుమందు షాపుల్లో బయో మందుల బాగోతం. అంతా ఇంకా కాదు. శాతాలవారీగా లాభాలను పొందుతూ రైతులను నిండా ఉంచుతున్నారు 50 లీటర్ల అమ్మితే గోవా ట్రిప్. 100 లీటర్లు అమ్మితే బ్యాంకాక్ ట్రిప్. ఇంకా అదనంగా అయితే ఆస్ట్రేలియా,అమెరికా, లండన్, ప్యారిస్, లాంటి దేశాలలో అమాయక పేద రైతుల సొమ్ములతో డీలర్లు .ఇది ఒక భారీ కుంభకోణం రైతుల సొమ్ముతో విదేశాలు తిరిగే హక్కు వీరికి ఎవరిచ్చారు. రైతులకే తక్కువ దొరికి నాణ్యమైన మందులను అందించవచ్చు కదా ! ప్రతి సంవత్సరం ఖమ్మం జిల్లా నుండి విత్తనాలు, పురుగుమందుల వ్యాపారులు విదేశాలలో జల్సాలు చేసి రావటం ఆనవాయితీగా మారిపోయింది . ఈ మోసానికి అంతే లేదు. ఇది మొదలై పదేళ్లు దాటిపోయింది. విచ్చలవిడిగా రైతులకు బయో నకిలీ మందులు అంటగట్టి రూ. కోట్లు గడిస్తున్నారు. అసలే వర్షాభావం, అప్పుడప్పుడు భారీ వర్షాలు కలిసి ఏటా నష్టపోతున్న రైతులను ఈ మందులు మరింత కుదేలు చేస్తున్నాయి. అయినా బయో మందుల వ్యాపారులను వ్యవసాయ అధికారులు కట్టడి చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీనికితోడు అధిక వర్షాల వల్ల దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. వీటి నివారణకు రైతులు అందుబాటులో ఉన్న వ్యాపారులనే ఆశ్రయించాల్సి వస్తోంది. వారు నకిలీ బయో మందులను రైతులకు అంటగట్టి జేబులు నింపుకుంటున్నారు.

## ఘనంగా కాన్షిరం జయంతి వేడుకలు



మన సాక్షి గొంతుక గోదావరిఖని పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి పట్టణం జెండా చౌరస్తా వద్దగల మాన్యశ్రీ కాన్షీరామ్ విగ్రహం వద్ద కాన్షిరామ్19వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాదిగ శక్తి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కళ్లేపల్లి రవి, ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ ఈ సందర్భంగా సురేందర్ సన్నీ, కళ్లేపల్లి రవి మాట్లాడుతూ కాన్సిరాం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు.

# గౌడ సంఘం ఆత్మీయ సమావేశం



మనస్సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు నాగార్జునసాగర్ నియోజకవర్గం గౌడ సంఘం ఆత్మీయ సమావేశం శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్ హాలియా ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది ఇట్టి ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా..గుండు శ్రీరాములు గౌడ్ ,మిర్యాలగూడ డివిజన్ గౌడ సంఘం అధ్యక్షులు,కాకునూరి సత్య నారాయణ గౌడ్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు హాలియా గీత కార్మిక సొసైటీ అధ్యక్షులు కొమ్మనబోయిన రఘు గౌడ్ నాగార్జునసాగర్ నియోజకవర్గ అన్ని మండలాలలో, అన్ని గ్రామాల గౌడ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు, మా గౌడ్స్ లకు కేటాయించిన రెండు వైన్ షాపులను గౌడ్స్ మాత్రమే టెండర్లు వేయవలెను అని నిర్ణయించడం జరిగింది .ఈ యొక్క షాప్ నెంబర్లు హాలియా పరిధిలో ఉన్న వైన్స్ నెంబర్ 122 కోట మైసమ్మ దగ్గర ఒకటి, వైన్స్ నెంబర్ 127 వైన్స్ రిజర్వేషన్ కోటలో నియమించడం జరిగింది.హనుమంతు మల్లేష్ గౌడ్ బూర రమేష్ గౌడ్ కనగంటి నాగరాజు గౌడ్ బూర నాగయ్య గౌడ్ నక్క జానయ్య గౌడ్ పోల గాని పెద్ద వెంకటయ్య గౌడ్ పోలగోని వెంకి గౌడ్ఈ సమావేశానికి సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు

# పశువుల పోషణలో పేరు పొందిన పొగిళ్లవాసులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు నల్లగొండ జిల్లా చందంపేట మండలం పొగిళ్ల గ్రామంలో పశువులను ఎంతో గొప్పగా సంరక్షిస్తారు సంరక్షించడమే కాదు వాటి ని కుటుంబం లో భాగంగా పశువులను సంరక్షిస్తారు మేకలైన,గేదలు,ఆవులు అదేవిధంగా ప్రతి ఒక్క సాధు జీవులను వారు తన ప్రాణంగా చూసుకుంటారు. వాటిని పోషించి వాటిపైన వచ్చిన ఆదాయాన్ని మరలా వారు పశువులను కొనుక్కోవడం జరుగుతుంది .మూగజీవాలకు ఎలాంటి హానిక జరగకుండా వారు చూసుకోవడంలో మేటి అయ్యారు పొగిళ్ల కంబాల పల్లి అడవి ప్రాంతమైనప్పటికిని ఎండాకాల సమయంలో అక్కడ పశుగ్రాసము లభించకపోతే వారు కృష్ణానది మీదిగా ఆంధ్రకు వెళ్లి పశువులకు మేత మేపుకుంటూ అదే ఆంధ్ర ప్రాంతమైన అడివిలో జీవనం కొనసాగిస్తారు అందులో భాగంగా నాగార్జునసాగర్ వాటర్ మీదుగా పశువులను ఎంత సుందరంగా ఎంత మనోహరంగా తీసుకెళుతున్నారు చూడండి అదే పశువులు ఆంధ్రకు వెళ్లి మేతను మేపాలి అంటే సుమారు 150 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది కానీ ఈ యొక్క నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ నుంచి ఒక రెండు కిలోమీటర్లు వాటర్ లో ఈదుకుంటూ వెళ్తే వారు సునాశనయంగా ఆంధ్రకు చేరవచ్చు అందుకే వారు పశువులను దృష్టిలో పెట్టుకొని మరి ఈ యొక్క నీటి మార్గాన్ని ఎంచుకుంటారు అక్కడ నివాసం చేస్తున్న ఆ గ్రామవాసులు పశువులపై వచ్చిన ఆదాయంతో వారు అవసరాలు తీర్చుకుంటూ జీవనాన్ని కొనసాగించుకుంటూ ఎంతో సంతోషంగా నివాసం చేస్తారు